క్లుప్తంగా

వివరాలు తెలపండి



వివరాలు నమోదు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి

దుద్యాల్: ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కోసం గతంలో దరఖాస్తు నమోదు చేసుకున్న వారి వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన ఆవాస్ ప్లస్ యాప్‌లో నమోదు చేసుకోవాలని హస్నాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి సూచించారు. సోమవారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఈ నెల 30న చివరి రోజుగా ఉందని.. లిస్టులో పేరు ఉన్నవారు తప్పకుండా వివరాలు నమోదు చేయించుకోవాలని ఆమె సూచించారు.

ఉత్తమ ట్రైనర్లకు సర్టిఫికెట్లు



సర్టిఫికెట్ అందుకుంటున్న భీమరాజు

కొడంగల్ రూరల్: ఇంఫాక్ట్ ఇంటర్నేషనల్(వ్యక్తిత్వ వికాసం) సంస్థ ఆధ్వర్యంలో ఇంటికొక స్పీకర్–ఊరికొక ట్రైనర్ అనే నినాదంతో నిర్వహించిన టీటీటీడబ్ల్యూస్ 243బ్యాచ్ శిక్షణలో భీమరాజు, దస్తప్ప మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ట్రైనర్ సర్టిఫికెట్‌లను అందుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఇంఫాక్ట్ ఫౌండర్ గురూజీ గంపా నాగేశ్వరరావు చేతుల మీదుగా కొడంగల్ పట్టణానికి చెందిన భీమరాజు, మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన దస్తప్ప సర్టిఫికెట్లను అందుకున్నారు.

గజ వాహనంపై పద్మనాభుడు



అనంతగిరి: వికారాబాద్‌లోని ఆలంపల్లిలో వెలిసిన శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి ఆలయ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామివారిని గజ వాహనంపై ఊరేగించారు. ఆలయ మఢ వీధుల్లో భక్తుల హరినామాలతో ముందుకు సాగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


పీఏసీఎస్ అభివృద్ధికి కృషి

మోమిన్‌పేట: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మోమిన్‌పేట పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తీసుకొన్న దీర్ఘ, స్వల్ప కాలిక రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఎరువులను లాభాపేక్ష లేకుండా రైతులకు విక్రయించడంతో రూ.11లక్షల 76వేలు వచ్చాయన్నారు. ప్రస్తుత సంవత్సరం దీర్ఘకాలిక రుణాలను రూ.13.64 కోట్లను రైతులకు అందించమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, డైరెక్టర్లు, సీఈఓ శేఖర్, రైతులు, బ్యాంకు సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతుల అభివృద్ధే లక్ష్యం

డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్నయాదవ్

షాద్‌నగర్‌రూరల్: రైతులకు రుణాలను అందించి వారిని అభివృద్ధి చేయడమే ప్రాథమిక సహకార సంఘం ధ్యేయమని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్నయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అర్ధ వార్షిక సమావేశం(మహా జనసభ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో పంట రుణాలకే పరిమితమైన పీఏసీఎస్ సంఘం వ్యవసాయేతర రుణాలను అందిస్తూ సభ్యుల మన్ననలను అందుకుంటుందని అన్నారు. గత మూడేళ్లలో రూ.3 కోట్ల వ్యాపారంతో ఉన్న సంఘం ప్రస్తుతం రూ.18.50 కోట్లకు విస్తరించిందన్నారు. పాలక వర్గం సభ్యులు, సిబ్బంది అంకితభావంతో పని చేయడం, బ్రాంచ్ మేనేజర్ సహాయ సహకారంతోనే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ రవికుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చల్లా పాండురంగారెడ్డి, సీఈఓ రఘునందన్, డైరెక్టర్లు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బక్కన్నయాదవ్

‘జీపీల’ రిజర్వేషన్ల ఖరారు



ఎన్కేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్ ఖరారు చేశారు. పులుసుమామిడి ఎస్సీ(మహిళ), సిద్దులూర్ బీసీ(మహిళ), మదన్‌పల్లి(జనరల్), పులుమద్ది బీసీ(జనరల్), గొట్టిముక్ల జనరల్ (మహిళ), సర్పన్‌పల్లి బీసీ(జనరల్), మైలార్‌దేవరాంపల్లి ఎస్సీ(జనరల్) అయ్యాయి. ఎంపీపీ ఎస్సీ జనరల్ కాగా జెడ్పీటీసీ సైతం ఎస్సీ జనరల్ రిజర్వ్ అయింది. అలాగే సర్పంచుల రిజర్వేషన్లు ప్రకటించారు. బురాన్‌పల్లి ఎస్టీ (జనరల్), కామరెడ్డిగూడ, సిద్దులూర్, గోదుమగూడ ఎస్సీ (జనరల్), పెండ్లిమడుగు, మైలార్‌దేవరాంపల్లి (ఎస్సీ మహిళ), పీరంపల్లి, పీలారం, సర్పన్‌పల్లి, జైదుపల్లి, నారాయణపూర్ బీసీ(జనరల్), కొటాలగుడెం, పులుమద్ది, పులుసు మామిడి, ద్యాచారం బీసీ (మహిళ)రిజర్వ్ అయింది. ఎర్రవల్లి, పాతూర్, రాళ్ల చిట్టంపల్లి (జనరల్), మదన్‌పల్లి, అత్వెల్లి, గొట్టిముక్ల, జనరల్ (మహిళ) రిజర్వు అయింది.

మోమిన్‌పేట: మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీలలో ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లను ఎంపీడీఓ విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 256 వార్డు సభ్యుల స్థానాలకు గ్రామ పంచాయతీ వారీగా రిజర్వేషన్లు ప్రకటించామన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయించామన్నారు. 29 గ్రామ పంచాయతీల్లో ఎస్టీలకు 3, ఎస్సీలకు 8, బీసీలకు 11, జనరల్‌కు 7 సర్పంచ్ స్థానాలు కేటాయించినట్లు చెప్పారు. అంరాధి కలాన్ (బీసీ జనరల్) అంరాధికుర్దు (జనరల్), బాల్‌రెడ్డిగూడెం (బీసీ జనరల్), బూరుగుపల్లి (జనరల్), చక్రంపల్లి (బీసీ జనరల్), చంద్రాయన్‌పల్లి (ఎస్సీ మహిళ), చీమల్‌ధరి (బీసీ మహిళ), చిన్న కోల్కుంద (బీసీ జనరల్), దేవరంపల్లి (ఎస్సీ మహిళ), దుర్గంచెర్వు (ఎస్సీ జనరల్), గోవిందాపూర్ (బీసీ మహిళ), ఇజ్రాచిట్టంపల్లి (జనరల్), కాస్లబాదు (జనరల్ మహిళ), కేసారం (ఎస్సీ జనరల్), కోల్కుంద (జనరల్ మహిళ), లచ్చానాయక్ తండా (ఎస్టీ మహిళ), మల్లారెడ్డిగూడెం (జనరల్ మహిళ), మక్తాతండా (ఎస్టీ జనరల్), మేకవనంపల్లి (ఎస్సీ మహిళ), మోమిన్‌పేట (బీసీ మహిళ), మొరంగపల్లి (ఎస్సీ మహిళ), రాళ్లగుడుపల్లి (ఎస్టీ జనరల్), రాంనాథ్‌గుడుపల్లి (బీసీ మహిళ), రావులపల్లి (బీసీ మహిళ), సయ్యద్‌అల్లిపూర్ (ఎస్సీ జనరల్), టేకులపల్లి (బీసీ జనరల్), వెల్‌చాల్ (ఎస్సీ జనరల్), ఏన్కతల (బీసీ జనరల్), ఎన్కేపల్లి (జనరల్) స్థానాలను రిజర్వు చేశామని ఆమె పేర్కొన్నారు.

నవాబుపేట జాబితా

నవాబుపేట: మండలంలో గొల్లగూడ ఎస్సీ మహిళ, ఆర్కతల ఎస్సీ మహిళ, మీనపల్లి కలాన్ ఎస్సీ మహిళ, నారెగూడ ఎస్సీ మహిళ, చిట్టిగిద్ద ఎస్సీ జనరల్, గుబ్బడి ఫతేపూర్ ఎస్సీ జనరల్, ముబారక్పూర్ ఎస్సీ జనరల్, పుల్ మామిడి ఎస్సీ జనరల్, తిమ్మారెడ్డి పల్లి ఎస్సీ జనరల్, మహితాబ్‌ఖాన్‌గూడ బీసీ జనరల్, ఎల్లకొండ బీసీ జనరల్, అక్నాపూర్ బీసీ మహిళ, మాదిరెడ్డిపల్లి బీసీ జనరల్, కొజ్జావనంపల్లి బీసీ మహిళ, నాగిరెడ్డిపల్లి బీసీ జనరల్, యావపూర్ బీసీ మహిళ, చించల్ పేట బీసీ మహిళ, అత్తపూర్ బీసీ జనరల్, కడిచర్ల బీసీ జనరల్, ఎత్‌రాజ్ పల్లి బీసీ జనరల్ తదితర గ్రామాలకు ఆయా సామాజిక వర్గాల ఆధారంగా రిజర్వేషన్లను ప్రకటించారు.

యాలాలలో..

యాలాల: గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు సోమవారం ఖరారు అయ్యాయి. మండలంలో అచ్యుతాపూర్(ఎస్సీ మహిళ), అడాల్‌పూర్(జనరల్ మహిళ), అగ్గనూరు(బీసీ మహిళ), అక్కంపల్లి(జనరల్ మహిళ), అన్నసాగర్(బీసీ జనరల్), బాణాపూర్(ఎస్టీ జనరల్), బండమీదిపల్లి(జనరల్), బషీర్‌మియాతండా(ఎస్టీ మహిళ), బెన్నూరు(ఎస్సీ మహిళ), చెన్నారం(బీసీ మహిళ), దేవనూరు(జనరల్ మహిళ), దేవులాతండా(ఎస్టీ మహిళ), దౌలాపూర్(జనరల్), గంగాసాగర్(జనరల్), గోరేపల్లి(జనరల్ మహిళ), హాజీపూర్(బీసీ మహిళ), జక్కేపల్లి(ఎస్సీ జనరల్), జుంటుపల్లి(బీసీ మహిళ), కమాల్‌పూర్(జనరల్ మహిళ), కిష్టాపూర్(ఎస్సీ మహిళ), కోకట్(బీసీ జనరల్), లక్ష్మీనారాయణపూర్(బీసీ మహిళ), ముద్దాయిపేట(బీసీ మహిళ), ముకుందాపూర్(జనరల్), నాగసముందర్(ఎస్సీ జనరల్), పగిడియాల(బీసీ మహిళ), పగిడిపల్లి(బీసీ జనరల్), పేర్కంపల్లి(బీసీ జనరల్), పేర్కంపల్లితండా(ఎస్టీ మహిళ), రాఘవపూర్(ఎస్సీ జనరల్), రాస్నం(జనరల్), రేళ్లగడ్డతండా(ఎస్టీ జనరల్), సంగెంకుర్దు(జనరల్), సంగాయిపల్లి తండా(ఎస్టీ జనరల్), సంగాయగుట్టతండా(ఎస్టీ జనరల్), తిమ్మాయిపల్లి(బీసీ జనరల్), విశ్వనాథ్‌పూర్(బీసీ జనరల్), యాలాల(బీసీ జనరల్), ఎన్కెపల్లి(ఎస్సీ జనరల్)లుగా ఖరారు చేశారు.

తాండూరులో..

తాండూరు రూరల్: మండలంలో సర్పంచుల రిజర్వేషన్ వివరాలు ఖరారు చేశారు. అల్లాపూర్ బీసీ(జనరల్), అంతారం ఎస్సీ(మహిళ), అంతారంతండా ఎస్టీ(జనరల్), బెల్కటూర్ జనరల్(మహిళ), బిజ్వార్ బీసీ(మహిళ), చంద్రవంచ బీసీ(జనరల్), చెన్‌గేస్‌పూర్ బీసీ(జనరల్), చెంగోల్ ఎస్సీ(మహిళ), చింతమణిపట్నం బీసీ(జనరల్), చిట్టిఘనాపూర్ బీసీ(జనరల్), వీరిశెట్టిపల్లి జనరల్(మహిళ), ఎల్మకన్నె ఎస్సీ(జనరల్), జినుగుర్తి బీసీ(జనరల్), గోనూర్ బీసీ(మహిళ), గౌతపూర్ బీసీ(మహిళ), గుండ్లమడుగుతండా ఎస్టీ(జనరల్), గుంతబాసుపల్లి బీసీ(మహిళ), ఐనెల్లి ఎస్సీ(జనరల్), కరన్‌కోట్ జనరల్, ఖాంజాపూర్ బీసీ(జనరల్), కోటబాసుపల్లి జనరల్(మహిళ), కోత్లాపూర్ జనరల్(మహిళ), మల్కాపూర్ జనరల్, మిట్టబాసుపల్లి ఎస్సీ(మహిళ), నారాయణపూర్ బీసీ(మహిళ), ఓగిపూర్ ఎస్సీ(జనరల్), పర్వాతపూర్ జనరల్(మహిళ), రాంపూర్ మీదితండా జనరల్, సంగెంకలాన్ బీసీ(మహిళ), సంకిరెడ్డిపల్లి ఎస్టీ(మహిళ), సిరిగిరిపేట్, ఉద్దాండపూర్, వీరారెడ్డిపల్లి జనరల్‌గా ఖరారు చేశారు.

పెద్దేముల్‌లో..

పెద్దేముల్ మండలంలో సర్పంచుల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. అడికిచెర్ల బీసీ(మహిళ), ఆత్కూర్ జనరల్, బాయిమీదితండా ఎస్టీ(జనరల్), బండమీదిపల్లి జనరల్, బండపల్లి జనరల్(మహిళ), బుద్దారం ఎస్సీ(మహిళ), చైతన్యనగర్ ఎస్టీ(జనరల్), దుగ్గాపూర్ ఎస్సీ(మహిళ), ఎర్రగడ్డతండా ఎస్టీ(మహిళ), గాజీపూర్ జనరల్(మహిళ), గిర్మాపూర్ ఎస్టీ(జనరల్), గోపాల్‌పూర్ బీసీ(మహిళ), గోట్లపల్లి బీసీ(జనరల్), హన్మపూర్ బీసీ(జనరల్), ఇందూర్ బీసీ(జనరల్), జనగాం బీసీ(జనరల్), జైరంతండా(ఓ) ఎస్టీ(మహిళ), జైరంతండా(ఐ) ఎస్టీ(మహిళ), కందనెల్లి ఎస్సీ(మహిళ), కందనెల్లి తండా ఎస్టీ(జనరల్), ఖానాపూర్ బీసీ(మహిళ), కొండాపూర్ బీసీ(మహిళ), మందనాంతాపూర్ ఎస్టీ(మహిళ), తదితర గ్రామాలకు ఆయా సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లు కేటాయించారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: రోటిబండతండా, సత్తర్‌కుంటతండా, సంట్రకుంటతండా గ్రామ పంచాయతీలకు ఎస్టీ(మహిళ), చెట్టుపల్లి తండా, ఎక్కచెరువు తండా, సాగారం తండా, వాల్యా నాయక్ తండా ఎస్టీ(జనరల్), నాజుఖాన్‌పల్లి-ఎస్సీ(మహిళ), చిలుముల మైల్వార్-ఎస్సీ(జనరల్), అల్లిఖాన్‌పల్లి, హకీంపేట్, ఆలేడ్ బీసీ(మహిళ), దుద్యాల్, లగచర్ల, కుదురుమల్ల బీసీ(జనరల్), హంసంపల్లి, పోలేపల్లి జనరల్(మహిళ), ఈర్లపల్లి, గౌరారం, సంగాయిపల్లి జనరల్ స్థానాలను కేటాయించారు.

ఎస్టీలు లేకున్నా..

బషీరాబాద్: మండలంలోని 39 పంచాయతీలకు జిల్లా కలెక్టర్ రిజర్వేషన్‌లు ప్రకటించారు. మంతన్‌గౌడ్ గ్రామంలో ఎస్టీలు లేకున్నా ఎస్టీ జనరల్‌గా రిజర్వేషన్ ఇవ్వడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దామర్‌చెడ్, గంగ్వార గ్రామాల్లో ఒక్క ఎస్సీకి కూడా వార్డు సభ్యులుగా రిజర్వేషన్ రాకపోవడంపై దళితులు మండిపడుతున్నారు. అల్లాపూర్(బి)(బీసీ జనరల్), మర్పల్లి(జనరల్), మల్కాశిరి(ఎస్సీ మహిళ), కాశీంపూర్ (బీసీ మహిళ), మంతట్టి(బీసీ మహిళ), నావంద్గీ(ఎస్సీ జనరల్), జీవన్గీ(ఎస్సీ జనరల్), నవల్గా(ఎస్సీ జనరల్), బహద్దూర్‌పూర్(ఎస్సీ మహిళ), కొర్విచెడ్(బీసీ జనరల్), ఇందర్‌చెడ్(బీసీ మహిళ), గొట్టిగాకలాన్ (బీసీ జనరల్), రెడ్డిఘణాపూర్ (బీసీ మహిళ), ఎక్మాయి(జనరల్ మహిళ), మంతన్‌గౌడ్‌తండా (జనరల్ మహిళా), మాసన్‌పల్లి(ఎం)(బీసీ మహిళ), కంసాన్‌పల్లి(బి)(జనరల్ మహిళ), గొట్టిగఖురు(బీసీ జనరల్), పర్వత్‌పల్లి(జనరల్), మంతన్‌గౌడ్(ఎస్టీ జనరల్), జలాల్‌పూర్(ఎస్టీ జనరల్), బషీరాబాద్ (బీసీ జనరల్), మైల్వార్(జనరల్), నీళ్లపల్లి(జనరల్), కొత్లాపూర్(ఎస్టీ మహిళ), గంగ్వార్(బీసీ మహిళ), కంసాన్‌పల్లి(ఎం)(బీసీ జనరల్), క్యాద్గీరా(జనరల్), దామర్‌చెడ్(జనరల్ మహిళ), కొర్విచెడ్‌గని(బీసీ జనరల్), బాబునాయక్‌తండా(ఎసీ మహిళ), బహద్దూర్‌పూర్‌తండా (ఎస్టీ జనరల్), బోజ్యానాయక్‌తండా(ఎస్టీ జనరల్), హంక్యానాయక్‌తండా(ఎస్టీ మహిళ), ఇస్మాయిల్‌పూర్ (ఎస్టీ జనరల్), కుప్పన్‌కోట్ (ఎస్టీ జనరల్), నంద్యానాయక్‌తండా (ఎస్టీ మహిళ), పర్యానాయక్‌తండా(ఎస్టీ మహిళ), వాల్యానాయక్‌తండా (ఎస్టీ మహిళ)గా కేటాయించారు.

పంట నష్ట పరిహారం చెల్లించాలి



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నవాబుపేట: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో పంటలు పూర్తిగా నాశనం అయ్యాయని, ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ మండల నాయకులు సోమవారం ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మూసీనది ప్రవాహంతో పొలాలు మునిగిపోయి నష్టం జరిగిందన్నారు. పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం దీనిపై తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు. వర్షాలకు మండలంలో పలు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వెంటనే బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, జగన్, గాలయ్య, రత్నం, పద్మారావు, రామిరెడ్డి, అరుణ్, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

దోమ: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ యాదగిరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకారంలో వివిధ అంశాలపై చర్చించి ఇప్పటివరకు ఎల్‌టీ లోన్, క్రాప్‌లోన్ ఎంత మేరకు ఇచ్చామో వివరిస్తామన్నారు. ఉదయం 11.30 గంటలకు నిర్వహించే సమావేశానికి డైరెక్టర్లు, రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

రేబిస్‌తో ప్రాణాలకే ప్రమాదం

మొయినాబాద్: రేబిస్ వ్యాధి భయంకరమైనదని.. ఇది కుక్కలు, పిల్లులు వంటి జంతువుల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని మండల పశువైద్యాధికారి అహ్మద్ అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా సోమవారం మున్సిపల్ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుక్కలు, పిల్లులు, ఇతర జంతువులు కాటుకు గురైనప్పుడు వెంటనే గాయాన్ని 15 నిమిషాల పాటు సబ్బుతో కడగాలన్నారు. సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంధ్య, ఎంఈఓ మల్లయ్య, ఎంపీఓ వెంకటేశ్వరరెడ్డి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హనుమద్వాహనంపై ఊరేగింపు



కల్యాణ మహోత్సవంలో అర్చకులు, భక్తులు



ఊరేగింపులో స్వామివారు

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం రాత్రి స్వామి వారిని హనుమద్వాహనంపై ఆలయ మఢ వీధుల్లో ఊరేగించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వీక్షించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

‘పరిషత్’పై అధికార పార్టీ ఫోకస్



పదవుల్లో న్యాయం చేయాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

- ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమీక్ష
- గెలుపు గుర్రాల ఎంపిక బాధ్యత స్థానిక నాయకులదే
- ఒక్క స్థానానికి ముగ్గురు పేర్లను ప్రతిపాదించాలని ఆదేశం

బషీరాబాద్ : పరిషత్ ఎన్నికల రిజర్వేషన్లు వెలువడిన నేపథ్యంలో ఎన్నికలపై అధికార పార్టీ ఫోకస్ పెట్టింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు గుర్రాల వేటలో పడింది. ఈ మేరకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సోమవారం బషీరాబాద్ మండల ముఖ్య నాయకులతో తాండూరు క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. రిజర్వేషన్ల ప్రకారం మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు బలమైన అభ్యర్థులను అన్వేషించాలని సూచించారు. ఒక్కో స్థానానికి గ్రామాల్లో ప్రజాబలం ఉన్నా అభ్యర్థుల పేర్లతో అక్టోబర్ 8వ తేదీ నాటికి జాబితాను తయారు చేసి పంపాలని ఆదేశించారు.

సమన్వయంతో పనిచేయండి

మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేసేలా పాత, కొత్త, సీనియర్, జూనియర్ తారతమ్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. మీరు చూపించిన వారికే టికెట్లు ఇస్తామని, వారిని గెలిపించుకునే బాధ్యత మండల, గ్రామ ముఖ్య నాయకులు తీసుకోవాలన్నారు. అయితే పార్టీలో కొత్త పాత అనకుండా అందరికీ ప్రాధాన్యత ఇవ్వాలని సీనియర్ నాయకుడు శంకర్‌రెడ్డి సూచించారు. మరోవైపు రిజర్వేషన్లలో ఎస్సీలకు అన్యాయం జరిగిందని సీనియర్ నాయకులు శంకరప్ప ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నికల్లో జెడ్పీటీసీగా పోటీ చేయడానికి యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు.

జెడ్పీటీసీ బరిలో అజయ్‌ప్రసాద్!

జెడ్పీటీసీ అభ్యర్థిగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్ పేరు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. జెడ్పీ పీఠం బీసీ జనరల్‌కు రిజర్వు అయిన నేపథ్యంలో అజయ్‌ప్రసాద్ కూడా బరిలో ఉండేలా ప్రణాళికలు వేస్తున్నారు. ఇందుకు స్థానిక, మండల నాయకుల మద్దతు కూడగట్టడంతో పాటు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆశీర్వాదం కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. మరోవైపు ఎంపీపీ బరిలో మహరాజుల కుటుంబం నుంచి వెంకటేష్ మహరాజ పేరు బలంగా వినిపిస్తోంది. ఈ ఇద్దరు నేతలపట్ల ఎమ్మెల్యే కూడా సానుకూలంగా ఉండటంతో వీరి అభ్యర్థిత్వాలు దాదాపు ఖరారు అయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సమీక్షలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్‌రామ్‌రెడ్డి, వైస్ చైర్మన అజయ్‌ప్రసాద్, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, మిరాణం శ్రీనివాస్ రెడ్డి, శంకప్ప, శ్రీనివాస్‌రెడ్డి, కలాల్ నర్సిములు, లక్ష్మణ్‌రావు, రామునాయక్, సతీష్ కుమార్, అనిల్, సాయిలుగౌడ్ పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలి

బీజేపీ నాయకుడు డాక్టర్ వైభవ్‌రెడ్డి

చేవెళ్ల: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి పిల్లలకంటే ఎక్కువ ఉంటే అనర్హులనే నిబంధనను ఎత్తివేయాలని బీజేపీ యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇద్దరి పిల్లల కంటే ఎక్కువ నిబంధన కేవలం స్థానిక సంస్థలకే వర్తింపజేయడం సరికాదన్నారు. పూర్తిగా తొలగించాలని లేదంటే అన్ని ఎన్నికలకు ఇదే నిబంధన కొసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నిబంధనను తొలగిస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఎన్నికలకు వెళ్లడంతో ఆశావహులు రాజకీయ నాయకులుగా ఎదగలేకపోతున్నారన్నారు. ఈ నిబంధన ఇప్పటికే పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ తొలగించిందని.. తెలంగాణలోనూ ఎత్తివేయాలని కదోరారు.

పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు

బీజేపీలో పార్టీ పటిష్ఠతకు పనిచేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వైభవ్‌రెడ్డి అన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రెడ్డిపల్లికి చెందిన గణేశ్ కుండేను సోమవారం పార్టీ శ్రేణులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ తెలంగాణలో యువతకు రాజకీయంగా పెద్దపీట వేస్తోందని.. అందుకే యువత అంతా పార్టీలో చేరేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎస్. ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు ఎ. అనంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



పాఠశాల ప్రతినిధులతో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

శంకర్‌పల్లి: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోకిలలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘ఆర్‌నీస్ నెస్ట్’ప్రీ స్కూల్, లెర్నింగ్ సెంటర్‌ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేయాలని, అదే విధంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ఎంఈఓ అక్బర్, ప్రిన్సిపాల్ స్వప్న, వీఆర్ఓ సంఘం మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, దయానంద్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్మాతా.. నమోస్తుతే

దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఊరూరా అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం సైతం సరస్వతి మాత అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో జగన్మాత వివిధ రూపాల్లో పూజలందుకున్నారు. మండపాల వద్ద అన్నప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. – సాక్షి, నెట్‌వర్క్



అనంతగిరి: వైభవలక్ష్మి ఆలయంలో అమ్మవారి అలంకరణ



ధారూరు: సరస్వతిమాత అవతారం



అనంతగిరి: రామమందిరంలో..



దుద్యాల్: వివేకనంద యువజన సంఘం ఆధ్వర్యంలో..



కొడంగల్‌రూరల్: కుంకుమార్చనలో భక్తులు



కొడంగల్‌రూరల్: దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న భక్తులు



మోమిన్‌పేట: మొరంగపల్లిలో పూజలందుకుంటున్న అమ్మవారు



పరిగి: టీచర్స్ కాలనీలో కుంకుమార్చన